# మోసపూరిత కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు పూర్తి మద్దతు పలికిన శ్యామ్‌నగర్ బస్తీ వాసులు

**● బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్**

కాచిగూడ/ గోల్నాక, నవంబర్ 3: మోసపూరిత వాగ్దానాలతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్‌లోని నవాబ్‌సాబ్‌వాడ, శ్యామ్‌నగర్, అంజుమన్ బడ, సుందర్‌నగర్–1, సుందర్‌నగర్–2 ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 80కు పైగా సీట్లు గెలుచుకోవడంతో పాటు కేసీఆరే ముఖ్యమంత్రి అవుతాడని పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన నాకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, ప్రతినిత్యం జనాల మధ్య ఉంటూ పనిచేసే తనను ప్రజలు భారీ మోజార్టీతో గెలిపించబోతున్నారని అన్నారు. గోల్నాక డివిజన్‌లో ఇతర పార్టీల నాయకులు రాజకీయాలకు ఆతీతంగా బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొనడం పార్టీకి కొండంతా బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో పూలిజాల గెల్వ య్యా, అబ్దుల్ కబీర్, భరత్‌రాజ్ ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, ఆర్‌కె బాబు, రెడపాక రాము, భూపతి లక్ష్మణ్, లక్ష్మీముదిరాజ్, ప్రతిభ, సురేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, కాలేరు రాజు, నర్సింగ్‌యాదవ్, ప్రభాకర్ ముదిరాజ్, రెడపాక కన్నా, రాజన్, అప్పశ్రీను, అంబటి రవి, పట్లూరి సతీశ్, మోబి న్, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, బాల్‌రాజ్, సతీశ్, ఉమ, ధనలక్ష్మి, శ్రీనావాస్, అనిల్‌యాదవ్, యుసుఫ్ శరీఫ్, యుసుపొద్దీన్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

**సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయాలి..**

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గత ఐదేండ్ల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ కోరారు. శుక్రవారం ఉదయం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో వాకర్స్‌తో ఆయన భేటీ ఆయ్యారు. పేరు పేరునా పలకరిస్తూ తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

**మా ఓట్లు గంపగుత్తాగా మేకే..**

గత నలభై ఏండ్లుగాఎదురు చూస్తున్న ముస్లిం శ్మశాన వాటిక ఏర్పాటు చేసి తమ కల సాకారం చేసినందుకు కృతజ్ఞతగా బీఆర్ఎస్‌కు గంపగుత్తాగా ఓట్లు వేసి రుణం తీర్చుకుంటామంటూ అంబర్ పేట ఆకాశ్ నగర్ వాసులు ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ప్రచారానికి విన్నూత్నంగా ప్లకార్డులు పట్టుకొని ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తో పాటు పార్టీ శ్రేణులతో కలసి అంబర్‌పేట డివిజన్ ఆకాశ్ నగర్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.




వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్




మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్




సుందర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



అంజుమన్‌బడాలో మైనార్టీలకు అందుతున్న
పథకాలను వివరిస్తున్న అభ్యర్థి కాలేరు వెంకటేశ్



ముస్లిం మత పెద్దను సన్మానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మంగళహారతి పడుతున్న మహిళలు



అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో వాకర్లతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేశ్

## బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలి..



నెహ్రూనగర్‌లో కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా
ప్రచారం నిర్వహిస్తున్న భరత్ ముదిరాజ్, రెడపాక రాము

కాచిగూడ, నవంబర్ 3: పేదల సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టి, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో రెండవసారి గెలిపించాలని గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భరత్‌రాజ్ ముదిరాజ్ అన్నారు. గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రెడపాక రాము ఆధ్వర్యంలో డివిజన్‌లోని నెహ్రూనగర్, శాస్త్రీనగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించి, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడపాక రాము, కాలేరు రామకృష్ణ, నర్సింగ్‌యాదవ్, కాలేరు రాజు, రాజన్,యుసుఫొదద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు ఒక నామినేషన్..

**● శివసేన అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఎ.సుదర్శన్**



అంబర్‌పేట నియోజకవర్గంలో మొదటి రోజు ఒక్క నామినేషన్ దాఖలైంది. శివసేన అభ్యర్థి ఎ.సుదర్శన్ శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన తన నామినేషన్ పత్రాలను అంబర్‌పేట రిటర్నింగ్ అధికారి అపర్ణకు అందజేశారు. – అంబర్‌పేట, నవంబర్ 3

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

కాచిగూడ,నవంబర్ 3: ప్రతి వాహనదారుడు, రాజకీయనాయకుడు ఎన్నికల నియమావళి పాటించాలని అసెంబ్లీ ఎన్నికల ఫ్లైయింగ్ స్కాడ్ ఇన్‌చార్జి ఎం.వెంకటేశ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలో భాగంగా అంబర్‌పేట రిటర్నింగ్ అధికారి అపర్ణ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి వెంకటేశ్ ఆధ్వర్యంలో నింబోలిఅడ్డాలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా కాచిగూడ అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**● ఎక్కడైనా మద్యం నిల్వచేస్తే సమాచారం ఇవ్వండి**

**● నకిలీ మద్యాన్ని వెరిట్ యాప్ ద్వారా గుర్తించండి**

**● ప్రజలకు విజ్ఞప్తి చేసిన కాచిగూడ ఎక్సైజ్ పోలీసులు**



వివరాలను వెల్లడిస్తున్న కాచిగూడ
ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్

అంబర్‌పేట, నవంబర్ 3: ఎన్నికల వేళ అక్రమ మద్యం నిలువచేసి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాచిగూడ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కాచిగూడ ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సై జయప్రకాశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నందున ఓటర్లకు పంపిణీ చేయడానికి ఎవరైనా మద్యం నిల్వాలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వినియోగదారులకు నకిలీ మద్యం విక్రయించే అవకాశాలు కూడా ఉన్నాయని, ప్రతి మద్యం షాపులో అమ్మేది నిజమైనదా? నకిలీదా? అని తెలుసుకునేందుకు 'వేరిట్ యాప్' ద్వారా తెలుసుకోవచ్చన్నారు. గూగుల్ ద్వారా ఈ వెరిట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బాటిల్ పై ఉన్న గుర్తును స్కాన్ చేస్తే ఆ మద్యం సీసా ఎక్కడ తయారైంది...ఏ షాపులో అమ్మబడుతున్నది అన్ని వివరాలు వస్తాయని తెలిపారు. దాన్ని బట్టి నకిలీదా? నిజమైనదా తెలుసుకోవచ్చన్నారు. ఇప్పటికే అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలను కొన్నింటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఎలాంటి సమాచారం ఉన్నా సెల్:8712659640కు సమాచారం ఇవ్వాలని కోరారు.